దేవుణ్ణి చూసినవాడు



బాలగంగాధర తిలక్

గవరయ్య పెళ్ళాం [.]చిపోయిందన్న వార్త ఊరుఊరంతా ఉత్సాహంగా వ్యాపిచింది. అంతకుముందు రోజునే చైనా ఇండియా స హద్దులలో దురాక్రమణ చేసిందనీ, యుద్ధం జరుగుతూన్నద వచ్చిన వార్త చటుక్కున అప్రధానమైపోయి అందరూ మ రచిపోయారు కూడా. ఆడది లేచిపోవడంలోని విశిష్టతని వూరువా రొక్కరే గుర్తించారా అనిపిస్తుంది యింత తెలుగు దేశంలోనూ!

రోడ్ల కూడలిలో, కాఫీ హొటలులో (ఆ వూళ్ళో ఒకటే వుంది), పొలంగట్లనీ, పం యితీ బిల్డింగ్ దగ్గరా పురుషులూ; పెరటి గోడల దగ్గరా, బావులూ, లాటి రేవుల దగ్గరా ఆడవాళ్ళూ విష యాన్నే చిత్ర విచిత్రంగా చెప్పుకుంటున్నారు. వట్టి లేచిపో డమే అయితే యింత సంచలనం కలిగించకపోను; అందు నూ ఎందుకూ పనికిరాని ఎ రింటి అరుగుమీది మిషన్ కు ట్టుపని వాడితో లేచిపోవ మే మరీ విడ్డూరంగా వుంది. ఇంతకన్న మరో ఏ పెద్దమనిషితో లేచిపోయినా యింత అప్రతిష్ఠ ఉండకపోనని వూళ్ళో అనుభవజ్ఞులైన పెద్దలు అనుకున్నారు. చాలామంది యువకులు గవరయ్య భార్య తమని నిష్కారణంగా అవమానించినట్లూ అన్యాయం చేసినట్లూ బాధపడ్డారు.

"వాడిలో ఏం చూసి లేచిపోయిందత్తా" అని మూడోసారి అడిగింది తన అత్తని ఒక పడుచు తన కుతూహలం ఆపుకోలేక.

"పోనీ నువ్వే వాడితో లేచిపోక పోయావూ నీకు తెలిసొచ్చును" అంది అత్తగారు విసుగుతో, కోపంతో.

"గవరయ్యకి బాగా శాస్తి అయింది" అని ఏకగ్రీవంగా ఆబాలగోపాలమూ తీర్మానించారు. గవరయ్యను చూసి జాలిపడినవాడూ, సానుభూతి తెలిపినవాడూ ఒక్కడు లేడు.

గవరయ్య అంటే ఆ వూళ్ళో అందరికీ అసహ్యం. మనిషి కూడా నల్లగా ఎగుడుదిగుడుగా వుంటాడు. మొహంమీద స్ఫోటకం మచ్చలు. పెదాలు లావుగా మోటుగా వుంటాయి. కనుబొమలు గుబురుగా గొంగళీ పురుగులు అతికించినట్లు వుంటాయి. ఊరికి శివారున వున్న పెద్ద పెంకుటింటి లోగిలిలో గవరయ్య వుంటాడు.

"నాకు తెలుసును, యిలాంటిదేదో జరుగుతుందని" అన్నాడు కన్నులరమూసి అవధాని. అవధాని ఆ వూళ్ళో ధర్మకర్త.

మునసబు చలపతీ, రణం నర సింహామూ తలవూపారు. దాంతో మరికాస్త ఉత్సాహంతో ఉపనిష ద్వాక్య లాంటి పై వ క్యానికి వ్యాఖ్యానం చెప్పాడు ధర్మకర్త.

"వేణుగోపాలస్వామి వూరికే పోనిస్తాడా? ప్రథమకళ ం చావనే చచ్చింది. ఇంక ఈ ౯ డో ఆవిడ చావుకన్న ఘోరమైన ప వేసి వూరు కుంది. ఒక్క ధర్మకార్య చేశాడా? ఒక్క మంచిమాట చెవిని ట్టాడా?"

మునసబు చలపతి వేతికర్రను నేలమీద తాటించి అనా డు "ఒక్క రిని దగ్గరకు రానిచ్చాడ ? కర్కో టకుడండీ యీ గవర య్య. ఎంత అహం, ఎంత పొగరు..."

"పాపపు సొమ్మం పాపిష్టి ఆర్జితం! దాని ఫలిత వూరికే పోతుందా? మొన్న రివాళ్ళం దరూ వెళ్ళి భజన చం కి ఒక్క రూపాయి — ఒక్క పాయి యిమ్మంటే తరిమి కొట్ డుట..."

అన్నాడు కరణం.

గవరయ్య యిరవై ఏళ్ళక్రితం ఇరవై ఏళ్ళవాడు ఈ వూ చ్చాడు. ఈ వూళ్ళో అతనికో మేనత్త వుంది. తల్లీ తండ్రీలే అతను యీ మేనత్త దగ్గరకు వ పడ్డాడు. వస్తూనే కొంత డబ్బుక డా తీసు కుని వచ్చాడు. ఈ వూ కి రెండు మైళ్ళ దూరంలోనే క వుంది. రోజూ ఉదయమే న్‌కివెళ్ళి చీకటి పడ్డాక తిరిగ చ్చేవాడు. కొన్నాళ్ళకి తోళ్ళ వ్యా పారం చేస్తున్నాడని తెలిసి ందరూ 'హరి హరీ' అని చెవు మూసు కున్నారు. మేనత్తతో ది చాలా పాపమనీ, చెడిసి క తు దనీ చెప్పారు. కానీ మేనత్త ఏమీ మాట్లాడలేదు. కొందరు చొరవ చేసి గవరయ్యతో జ తు చర్మ విక్రయం మంచిది కాదని చెప్పారు.

'జంతువులేంఖర్మ మనుషులతోలు నే అమ్ముతాను. మరీ పల్చన కాబట్టి పనికిరాదు కాని' అని సమాధాన మిచ్చాడట గవరయ్య.

గవరయ్య ఒంటెత్తు మనిషి. ఎవరితోనూ మాట్లాడడు, కలవడు. అసలు గవరయ్య నవ్వడం ఎవరూ చూడలేదు. అదేకాక గవరయ్యకి "పాపం" "పుణ్యం" అనే భేదాలు వున్నట్టు కూడా తెలియదు.

ఈ యిరవై ఏళ్ళలోనూ అతను లక్షరూపాయలకిపైగా సంపాదించా డని ప్రతీతి. ఊళ్లో పెద్దలు—ఉదా రులూ ధర్మపరులూ కాబట్టి, అతని పాపవ్యాపారాన్ని క్షమించి అతని శ్రేయస్సుకోరి, అతని ఆముష్మిక సుఖంకోసం దానధర్మాలు చేయ మనీ, గుడి మండపం కట్టించమనీ, పాఠశాల బిల్డింగ్‌కి చందా యిమ్మన మనీ, సప్తాహాలు చేయించమనీ చెవిలో యిల్లు కట్టుకుని చెప్పారు. గవరయ్య గుండ్రంగా లోతుగా వున్న కళ్ళని కుంచించి మోకైన పెదాలమధ్య చుట్టని నొక్కిపెట్టి, విసుగ్గా, విసురుగా "నే నొక్క కానీ యివ్వను. పోయి మీఅబ్బతో చెప్పు కోండి" అనేవాడు. మంచి లేదు, మర్యాదా లేదు. వీడికి అనుకున్నారు వాళ్ళందరూ పరోక్షంగా. అతనికి లక్ష రూపాయి లుండడంవల్ల అతని ఎదురుగా అలా అనలేదు, వాళ్ళు సహజంగా జ్ఞానులు కాబట్టి.

గవరయ్య మేనత్తగారింటికి చేరిన కొద్దిరోజులలోనే మొదటి భార్యను తీసుకొచ్చాడు. ఆ భార్యనెక్కడికి పంపేవాడు కాడు. పొరుగిళ్ళకు కూడా వెళ్ళేదికాదు. మేనత్తా, భార్యా, గవరయ్యా — ముగ్గురూ మూడు దెయ్యాలలా వుండేవారు. ఒక పుకారుకూడా వూళ్ళో వుండేది. గవరయ్య పెళ్ళాన్ని ఏదో భూతం ఆవహిస్తోంటుందనీ, ఊళ్ళో ఎవరికీ తెలియకుండా అందరూ నిద్రపోయే అర్ధరాత్రి వేళ భూతవైద్యుడెవడో వచ్చి ప్రయోగాలు చేస్తాడనీ, ధూపాలు వేస్తాడనీ చెప్పుకుంటూం టారు. ఇంత ఒంటరిగా సంఘ జీవి తంలో కలవకుండా వీళ్ళెలా వుంటు న్నారో ఎవరికీ అర్థంకాలేదు. కొంత కాలానికి గవరయ్య పుట్టిన వూరు నుండి వచ్చానని చెప్పుకుంటూ కొన్నాళ్ళు ఆ వూళ్ళో ఒక గాజుల వర్తకుడు తిరుగుతుండేవాడు. అతను గవరయ్యను గురించిన భోగట్టా అందజేశాడు.

గవరయ్య తండ్రి చాలా దుర్మా ర్గుడట. జూదమూ, తాగుడూ రెండిం టినీ సమపాళంగా అభ్యసించి ప్రాక్టీసు చేశాడుట. తల్లి రోగిష్టిదై మంచానపడి ఉండేది. అందువలన గవరయ్య తండ్రి పొరుగూళ్లో ఒకావిడని వుంచుకొన్నాట్ట. గవ రయ్య చిన్నతనంలో తల్లి సంరక్షణ ఏమీ ఎరగనివాడు. ఎప్పుడూ ఒంటరిగా వుండేవాడు. తండ్రికున్న చెడ్డ పేరువలన గవరయ్యతో ఎవరూ కలసేవారు కాదు. ఆఖరికి ఆ వూరి బళ్ళో కూడా చేరనివ్వలేదు. ఆ స్కూలు స్థాపించినాయన అక్కడ పేరొందిన భూస్వామి. ఆ భూస్వామితో గవరయ్య తండ్రికి ఎడతెగని వైరం. భూస్వామి పలుకు బడీ, దైవభక్తీ వున్నవాడు. ప్రతి ఏటా సుబ్బారాయుడి షష్ఠి ఉత్స వాలూ, అన్న సంతర్పణా చేయించేవాడు. గవరయ్య తండ్రి రౌడీ ముఠాతోచేరి ఆ వుత్సవాలలో గలభా చేయించేవాడు. ఒకానొక ప్రాణావసర సమయంలో గవరయ్య తండ్రిచేత యిచ్చిన దానికన్న రెండు రెట్లుకి తనఖా వ్రాయించు కొని వున్నభూమి కాస్తా అన్యా యంగా కాజేశాడని గవరయ్య తండ్రి ఆరోపణ. కాని వూళ్లో పెద్దలు ఒక రౌడీ మాటల్ని నమ్మే టంత అవివేకులు కారు. అదేకాక

వాళ్ళు లాటుమూటుగా వడ్డీ వ్యాపారం ఆ భూస్వామి పద్ధతి మీదే చేస్తున్నారు కాబట్టి పెద్ద మనిషీ, పరమభక్తుడూ అయిన భూస్వామి యిలాంటి అక్రమం చేస్తాడని కలలో కూడా ప్రజా సామాన్యం నమ్మదలచుకోలేదు.

గవరయ్య ఒంటరితనాన్ని చూసి బాధపడి తండ్రి ఒక కుక్కపిల్లనీ, రెండు పిల్లిపిల్లల్నీ తెచ్చి యిచ్చి వాటితో ఆడుకోమనేవాడు. 'మనుషుల కంటె యివే నయం' అనేవాడు రోగిష్ఠి అయిన భార్యతో; గవరయ్య బాల్యమంతా కుక్కలతో, చెట్లతో, గోడలతో ఆడుకుంటూ గడిపాడు. కొన్నాళ్ళకి రోగిష్టి తల్లి చనిపోయింది. ఆమె చనిపోవడంతో గవరయ్య తండ్రి దుండగాలెక్కువైపోయాయి. గవరయ్య తండ్రికి భార్య అంటే చాలా ప్రేమ. ఆమె జబ్బుకోసం చాలా డబ్బు ఖర్చుపెట్టాడు. ఇప్పుడామెకు చివరి రోజుల్లో వైద్య సహాయం చేయించలేకపోవడం భూస్వామి అక్రమం వల్ల నేనని ఆలోచించిన గవరయ్యతండ్రి మరీ పేట్రేగిపోయాడు. భూస్వామి పాలేరు పొలంలోంచి వస్తూండగా ఎవరో వాడితల రెండు చెక్కలయ్యేట్టు యినపకడ్డీతో కొట్టారు. భూస్వామి తన అనుమానమంతా గవరయ్య తండ్రి మీద వుందన్నాడు. గవరయ్య తండ్రిని అరెస్టు చేశారు. కేసు మోపారు. ఊళ్లో అందరూ బలమైన సాక్ష్యం యిచ్చారు, వాళ్లు స్వయంగా. చూసినా చూడకపోయినా. భక్తిపరుడైన భూస్వామి అజ్ఞల్ని దైవాజ్ఞగా శిరసావహించారు. గవరయ్య తండ్రికి యావజ్జీవ శిక్ష పడింది. తండ్రి ఆఖరిమాటగా కొడుకుతో 'ఎవర్నీ నమ్మకు. నీ కాళ్ళమీద నువ్వు నుంచో. ఈ మనుషులందరూ దొంగ వెధవలు. విష సర్పాలు' అని చెప్పి మరీ పోలీసులతో వెళ్ళాడు.

తల్లిలేని, తండ్రిలేని గవరయ్య ఆ యింట్లో బెంబేలెత్తిపోయాడు బెంగతో రెండు రోజులు తిండీ తిప్పలులేక యింట్లో మూలగా కూర్చుని పధ్నాలుగేళ్ళ గవరయ్య హోరుమని ఏడ్చాడు. ఎవరూ ఆ చాయలకి రాలేదు. పలకరించలేదు. రౌడీ, హంతకుడూ అయిన తండ్రి దుర్గుణాలు వీడికీ సంక్రమించి వుంటాయనీ, వీడి కెంతదూరంలో వుంటే అంత మంచిదని ఆ వూళ్ళో మంచివాళ్ళందరూ అనుకున్నారు కాబోలు. గవరయ్యకి జ్వరం వచ్చింది. మందులేదు, మాకులేదు. జ్వరం స్ఫోటకంలోకి మారింది. ఆ యింట్లోంచి రాత్రిళ్లు 'అమ్మా చచ్చిపోతున్నానేవ్' అనే కేకలు వినవచ్చేవి భయంకరంగా దీనంగా.

మశూచి అని తెలియగానే ఆ పొలిమేరలలో కూడా జనం నడవడం మానివేశారు. 'ఈ కొడుకు కూడా పోతే వూరికి పీడా వదలిపోతుం'దన్నారు కొందరు. ఇలా వుండగా ఒకరోజు సాయంత్రం ఒక గుర్రబ్బండీ గవరయ్య యింటి ముందాగింది. దానిలోంచి నలభై ఏళ్ళ స్త్రీ దిగింది. ఒంటినిండా నగలున్నాయి. మనిషి పొడుగ్గా, బలంగా వుంది. చెంపల దగ్గరైనా జుట్టు నెరవలేదు. ఆ వీధివీధంతా వింతగా ఆమెకేసి చూస్తూ నుంచున్నారు. కాని ఆమె పక్కకికూడా చూడకుండా సరాసరి లోపలికి వెళ్ళిపోయింది. నౌకరు పెట్టెలన్నింటినీ లోపల పెట్టి తలుపులు దభాల్న వేసేశాడు.

నౌకరు ద్వారా ఆమె గవరయ్య తండ్రికి యిలాకా వున్న ఆవిడనీ, ఆరునెలలు పుణ్యక్షేత్రాలు సేవించి పదిరోజుల క్రితమే తిరిగి వచ్చిందనీ, గవరయ్య తండ్రికి యావజ్జీవ శిక్ష పడడమూ కొడుకు దిక్కులేనివాడై వుండడమూ తెలిసి యికా యెకీని సామాన్లు పట్టించుకుని ఆ వూరు వచ్చేసిందనీ తెలిసింది. అంతే, నాటినుండీ గవరయ్య ఆమె సంరక్షణలో పెరిగాడు. జబ్బునుంచి కోలుకున్న గవరయ్య మరీ వికృతంగా వున్నా ఆమె లక్ష్యం చేయలేదు. తండ్రితో సంబంధమున్నంత మాత్రాన యీ చాతకాని వికారపు కొడుకు బాధ్యత తీసుకోవడంలోని అవివేకాన్ని ఒకరిద్దరు చొరవగల స్త్రీలు ఆమెకి చెప్పిచూశారు. కానీ ఎవర్నీ లక్ష్యంచేయనిగుణం ఆమెలో వుంది. కొన్నాళ్ళకి ఒక పిల్లని వెతికితెచ్చి గవరయ్యకి పెళ్ళిచేసింది. గవరయ్య యిరవయ్యోయేట ఆమె మరణించేముందు గవరయ్యకి తన నగలూ, పదివేల రూపాయల నగదూ యిచ్చివేసింది.

తర్వాత అత నీవూరిలో మేనత్త యింటికి రావడం, తోళ్ల వ్యాపారం చేయడమూ, ఏడెనిమిదేళ్లకు మొదటి భార్య పోవడమూ వూళ్లో అందరికి తెలిసినదే. ఈచరిత్రఅంతా గాజుల వర్తకుడి ముఖతః విన్న తర్వాత గవరయ్య అంటే వున్న వాళ్ళ అసహ్యభావం యీసారి శాస్త్రీకమైన ఆధారంతో మరంత గట్టిపడింది. తండ్రి దుర్మార్గుడు, హంతకుడు. వీడు చిన్నతనం నుండీ పిల్లులతో కుక్కలతో కలిసి జంతు లక్షణాలు అలవరుచుకున్నవాడు. పైగా వీడి పెంపకం ఒక చెడిన స్త్రీ చేత. ఇంతటి అమానుషుడు వచ్చి వచ్చి తమ వూళ్లో పడ్డాడనే బాధ ఒకవైపున పీడించింది నలుగుర్నీ.

అయినా అవధాని మొదలైన పెద్దలు మొదట నిరాశ చెందలేదు. గవరయ్య దుర్మార్గుడు నిజమే, వికృత రూపుడు — అదీ నిజమే—

తీసినిగొట్టు, ఎవరికీ కానీ రాల్చడ
ఒప్పుకున్నాం — ఒంటెత్తు మనిః
సభ్యత లేనివాడు—అందరికీ తెః
నును;" అయితేనేం ధనవంతుడ
ఆ ధనాన్ని సత్కార్యాలకు ఉపయో
గించేటట్టుచేస్తే అతనికీ, పెద్దల
ముక్తి వుంది. ఇంత వుదారా
యంతో ఎన్నో విధాల ఎన్నోసా
గవరయ్యని కదిపి చూశార
వేణుగోపాలస్వామి పేర వుత్సవ
లన్నారు, మండపం కట్టించ
లన్నారు, ఒకవైపు ఒరిగిన ప్రాక
రం బాగు చేయించాలన్నారు–దేని
గవరయ్య లొంగరాలేదు. చివరి
గుళ్లోకివచ్చి దైవదర్శనం చేసుకు
ప్రసాదం తీసుకోమన్నారు. అ
ఖర్చులేనిపని. ఎప్పటికైనాగవరయ
రాతి గుండెలలో భక్తి విత్తనం నా
కుంటుందని వాళ్ళ ఆశ. కా
ఏనాడూ గవరయ్య గుడి చాయల
కూడా రాలేదు.

ఒక తోటివాడు నాస్తికు
పాపిష్ఠి పోతూంటే వూరుకోల
మంచితనం వలన, కార్యదీక్షవల
వూరి పెద్దలతనిమీద బహిష్క
రాస్త్రం ప్రయోగించారు. కా
అదేమీ పని చేయలేదు. ఎం
కంటే గవరయ్య వూరినే బహిష
రించాడు మొదటి నుండీ. చాక
కోమటీ, మంగలీ అతనికి చా
చాటుగా వాళ్ళవాళ్ళ సేవలందిం
డం మానలేదుకూడా. నిక్కచ్చి
వాళ్ళందరికీ జీతాలిస్తాడేమో గ
రయ్య బేరాన్ని పోగొట్టుకోవ
నికి వాళ్ళెవరూ యిష్టపడలేదు.

మొదటి భార్య కాలుజా
నూతిలో పడి మరణించినప్పు
అవధానీ తదితరులూ గవరయ్య
పరామర్శించారు. ఇదంతా క
ఫలితమనీ, యిప్పటికేనా మేలు
మనీ హెచ్చరించారు. కాని గ
రయ్య ఖాతరు చేయలేదు. పై
ఏడాదిలో తనకన్న పదిహేనేళ

చిన్నదైన ఒక పిల్లను పెళ్ళి చేసుకుని యింటికి తీసుకొచ్చాడు. ఆ పిల్ల అందంమాట ఎటున్నా ఫ్యాషన్‌గా అలంకరించుకునేది. ఆమెని ఎంతో ఆప్యాయంగా ప్రేమగా చూసేవాడని గవరయ్యని గురించి అనుకునేవారు. అయితే ఆమె అయినా యిల్లుదాటి యీవలకి వచ్చేదికాదు. ఎవరేనా కుతూహలం కొలదీ వెళ్ళి పలకరిస్తే కబుర్లు సరదాగా చెప్పేది. ఎవరేనా గవరయ్య రూపాన్ని గురించిగాని, వయస్సు గురించిగాని వ్యంగ్యంగా హేళన చేస్తే "ఆయన చాలా మంచివారు" అనేదిట. నాలుగు రోజుల కొకసారి ప్రక్క టౌన్‌కి బండీ మీద వెళ్ళి సినీమా చూసి వచ్చేదిట. గవరయ్య తన నిబంధనల్ని ఈ భార్య విషయంలో సడలించాడని ఆశ్చర్యపోయారు. కానీ ఆ సడలింపుకూడా కొంతవరకే. ఆ యింటిలో వున్న వాళ్లు అలాగ మనుషులకీ, వూళ్లో జరిగే సంఘటనలకీ దూరదూరంగా వుండవలసిందే.

ఎదురింటి అరుగుమీద వున్న మిషన్ కుట్టువాడితో యీమెకి లేచిపోవడం దాకా యింత చనువు ఎలా ఏర్పడిందో ఎవరికీ తెలియదు. కాని ఈ దుస్సంఘటనతో మున్సబూ, కరణమూ తదితరులూ మహదానందం పొందారు. కటిక చీకట్లో వాళ్ళకి మళ్ళీ ఆశాకిరణం గోచరించింది. ఇనుము వేడెక్కినప్పుడే సాగగొట్టాలన్నారు. నలుగురూకలిసి ఒకరోజున గవరయ్య యింటికి వెళ్ళారు. ఇల్లు చాలా పెద్దది. మండువా లోగిలి. ఇంటి చుట్టూ పెద్ద దొడ్డి. వెనకాల గడ్డి వామూ, దూడలపాకా, చెట్లూ, చేమలూ వున్నాయి. ఆపైన యింకేమీ యిళ్లు లేవు, అన్నీ పొలాలే. మేనత్తవున్న చిన్న లోగిలిని క్రమక్రమంగా సెంచే యింత యింటిని చేశాడు గవరయ్య.

ఆయిల్లు అన్నియిళ్ళలా వుండదు. కలకలలాడుతూన్నట్టు వుండదు. ఏదో భయంకరమైన ఏకాంతం ఆ యింట్లో పేరుకున్నట్టు వుంటుంది. రాత్రుళ్ళు దెయ్యాలు గదిలోంచి గదిలోకి వంకర కాళ్ళతో తిరిగి తిరిగి పగటివేళ అటకమీదా, చూరు మూలల్లోనూ దాక్కున్నట్టు వుంటుంది. పలుకుబడీ, స్తోమతూ సహజంగా ధైర్యమూ వున్న ఆ నలుగురికీ ఆ యింట్లో అడుగు పెడుతూంటే కొంచెం బెదురుగా వుంటుందన్నమాట నిజం.

గోడకు చేరబడి కళ్ళు మూసుకుని వున్నాడు గవరయ్య. బనీను లోంచి అతని బలిష్ఠమైన రొమ్మూ, కండలూ మశూచికపు గుంటలతో నాట్లుతిన్న తుమ్మబాదుల్లా వున్నాయి. అడుగుల చప్పుడు విని కళ్లు తెరిచి చూశాడు. కళ్ళు ఎర్రజీరతో తాగినవాడి కళ్ళలా వున్నాయి అవధానీ, మున్సబూ, కరణమూ, మరొక పెద్ద మనిషీ తేరి చూస్తున్న గవరయ్యకి దగ్గరగా వున్న బల్లమీద కూర్చున్నారు. గవరయ్య ఏమన్నట్టుగా ప్రశ్నార్థకంగా చూశాడు.

"నీకు రావాల్సిన కష్టం కాదోయ్ గవరయ్యా. నిమ్మకు నీరోసినట్టు వుండే స్వభావం నీది, ఒకరిజోలీ, శొంఠీ అక్కర్లేదు. విషయం తెలియగానే 'అరే! పాపం' అని మనస్సు కొట్టుకులాడి పోయిందంటే నమ్మ" అన్నాడు కరణం.

గవరయ్య మాట్లాడలేదు. అలాగే చూస్తున్నాడు.

పన్నులు కట్టడంలో కానీ, పాలేళ్లకి జీతాలివ్వడంలోకానీ – తన ధర్మం తాను టైముకి నెరవేర్చుకునేవాడు. ఒకరిసొమ్ము ఎప్పుడూ

తవదగ్గర వుంచుకోలేదు. సుబ్బం
గాడికి సొలు తిరక్కముందే ధాన
కొలిచి యిచ్చేశాట్ట గవరయ
"వాడు తెగ చెప్పుకోవడమే–
కామందు మహదొడ్డమనిషీ అని..
అన్నాడు మున్సబు. గవరం
అలాగే చూస్తున్నాడు. అతను
మాటలు వింటున్నాడో లేదో
యదు.

"కాని ఒక్కమాట గవరం
బాబూ!" మందంగా, గంభీరం
అందులోనే ఒక విశేషమైన దయ
మృదుత్వాన్నీ కలిపి వాచా చ
త్కారియైన అవధాని ధర్మకర్తృత్వ
హోదాతో పలికాడు. "భగ
తుడి ఆసరా లేకుండా ఎటువం
వాడూ యీ సంసార సాగరా
సుఖంగా దాటలేడనుకో. నువ
వృత్తముడివీ, ముక్కుకి సూటి
పోయేవాడివీ. అయితే నే
నీ వ్యాపారం వుంది చూడు.
అది కేవలం ధర్మవిరు
మని శాస్త్రిలు నొక్కి చె
తున్నాయి. అయితే కలియుగం
కొన్ని మినహాయింపులు చేశా
మనుషులు. అందుకని ఫరవాలే
కాని ఒక్కటి చెప్పారు– ఏమై
ఆ భగవంతుని స్మరించడం మ
కుండా వుంటే అన్ని కష్టా
మంచులా విడిపోతాయి. ఫ
పుష్పం పత్రం తోయమ్– అన్నా
భగవానుడు అల్పసంతోషి ...!

క్రమంగా అందరి మొహాలలో
విజయాన్ని సూచించే నవ్వు అల
కొంది. ఎప్పుడూ కసురుకొని వి
క్కవే గవరయ్య యీవేళ మౌనం
వున్నాడు. అభేద్యమనుకున్న కో
గోడకు పగులు ఏర్పడింది. ఇ



మెలమెల్లగా గవరయ్యని మార్చి వేయవచ్చుననే భావం వారిలో ఏర్పడింది. అందరూ లేచారు. వెళ్ళి వస్తామన్నారు, కాని గవరయ్య అలాగే శిలాప్రతిమలా కళ్ళప్పచెప్పి చూస్తూ కూర్చున్నాడు.

2

ఒక ఏడాది గడిచింది. అప్పుడప్పుడు కరణమూ, మున్సబూ వగైరాలు గవరయ్య యింటికి వచ్చిపోతున్నారు. గవరయ్యని దైవదర్శనానికనీ, హరికథకనీ, మరొకటనీ చెప్పి పిలుచుకు వెళుతున్నారు. ఊళ్ళో వాళ్ళు కూడా గవరయ్య వీధిలో వెళుతూంటే నమస్కారాలు పెడుతున్నారు. గవరయ్య మాత్రం ఏమీ మాట్లాడడు. మంత్రించిన వాడిలా ఆ దేవాలయంలో కాని, హరికథలో కానీ కూచుంటాడు. సగంలో ఒక్కొక్కసారి చటుక్కున లేచి వెళ్ళిపోతాడు. పెద్దలు తల పంకించి 'రాక్షసముండాకొడుకు. ఒక్క రోజులో మారతాడా' అనేవారు.

"మారకేం చేస్తాడు? సంఘాన్నీ, ధర్మాన్నీ కాదని ఎక్కడికి పోతాడోయ్ వీడు" అనేవాడు అవధాని.

వేణుగోపాలస్వామి గుడి ప్రాకారం పూర్తిగా పడిపోయేటట్టు వుంది. ఇంక జాగు చేస్తే లాభం లేదనుకున్నారు వూళ్ళో పెద్దలు. పాతికవేలైనా వుంటేగాని యీ పని జరుగదు. ఇంత మొత్తాన్ని ఒక్క గవరయ్య తప్ప యివ్వగలిగినవాడు మరొకడు లేడన్నారు. ఈ యేడాదిలోనూ గవరయ్య చాలా లాభాలు సంపాదించాడు. తోళ్ళ వ్యాపారం అలా వుండగా, పట్టణంలో నూనె మిల్లులో ముప్పాతిక వాటా కొన్నాడు. ఒక్క వేరుశనగనూనెలోనే ఒక లకారం లాభం వచ్చిందని వూరంతా వింతగా చెప్పుకుంటున్నారు. ఈ అభివృద్ధికి కారణం అతనిలో పొడచూపిన దైవభక్తి అని వాళ్ళనుకోవడమే కాకుండా అతడు ఏమరిపోతాడేమోనని అతనివద్ద మరిమరీ పనికట్టుకు చెప్పేవారు. ఒక మంచిరోజున మున్సబూ, కర

బము, ధర్మకర్తా యింకా ళ్ళో మోతుబరులూ, అందరూ క ి గవరయ్య యింటికి వెళ్ళి ప్రా రోద్ధరణను గురించి చెప్పారు. అతనే పూనుకోవాలన్నారు. "నీ ు చిర స్థాయి అయిపోతుంది గవరయ్యా. నీ పేరు మీదుగా రోజూ పూజా పునస్కారాలు జరిపిస్తాం" అని చెప్పారు.

"దేవుడికి అసలు గుడెందుకు? ఆ గుడి చుట్టూ గోడెందుకు?" అన్నాడు గవరయ్య చుట్ట చివరని నోట్లో నములుతూ.

నిశ్చేష్టులయారందరూ! "అపచారం! అపచారం!" అని లెంపలు వాయించుకున్నాడు కరణం.

ధర్మకర్త కరణానికి కన్నుగీటాడు. "గవరయ్య వేసిన ప్రశ్న సామాన్యమైంది కాదు. తత్వవేత్తల్నీ, మహర్షుల్నీ కూడా ముప్పుతిప్పలు పెట్టిన జటిల ప్రశ్న అది. అయితే గవరయ్యలో మనకి తెలీకుండానే గొప్ప సాధన జరుగుతోంది. నాలుగు రోజులు మనం ఓపికపడితే గవరయ్యే వంటి పెద్దమనిషి తన ప్రశ్నకి తనే జవాబు పొందుతాడు. భగవదనుగ్రహం నేరుగా ఒక్కసారి రాదోయ్. అంచెలంచలుగా వస్తుంది. అలాగా వచ్చిన రోజున గవరయ్య – ఏదీ –మన గవరయ్యే వచ్చి "ఇదిగో అవధానిగారూ! ఈ పదివేలూ దగ్గిరుంచండి– ప్రాకారం కట్టించెయ్యండి",అని అనడూ?

గవరయ్య ఎప్పుడూ చెయ్యని వాడు అవధానికి నమస్కారం చేశాడు. "సెలవు తీసుకోండి, నాకు పనుంది, ఊను కెళ్ళాలి" అని అంగలేసుకుంటూ వెళ్ళిపోయాడు, అవధాని ఆశ్చర్యపడ్డాడు. అందరూ మొహామొహాలు చూసుకున్నారు.

"అవధానీ జయించావోయ్. తల వంచి నీకు నమస్కరించాడుకూడా! పిణ్ణి తగలెయ్యా – మారుతున్నాడు. మారి పోతున్నాడు" అన్నాడు కరణం హుషారుగా.

"ఈ వర్షాకాలం వెళ్ళేసరికి -



ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరో ్యము వున్నది
లైఫ్‌బాయ్ మురి లో గల క్రిములను కడిగి వేస్తుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి
హింటాస్-L. 50-77 TE

"నే చెబుతున్నాగా — పాతికవేలూ మనముందు పడేస్తాడు. ఆ ప్రాకారంతోపాటు మన యిళ్ళకి ప్రహారీ గోడలూ లేస్తాయి!" అన్నాడు మీసాల్లో ముసిముసి నవ్వులు నవ్వుతుంటూ మున్సబు.

3

వర్షాకాలం రానే వచ్చింది. రావడంలో మంచి వూతంగా, కోపంగా, బలంగా వచ్చింది. కుంభవృష్టిగా వర్షం, దట్టమైన మేఘాలతో నల్లబడిన ఆకాశం, మెరుపులూ, వురుములూ ప్రకృతి పెళ్ళి సందిరిలా హడావిడిగా వుంది. రోడ్లు బురదైనా కుచ్చెళ్ళు నెత్తిపట్టుకుని ఆడవాళ్ళు, అందులో కొత్తగా పెళ్ళయిన వధువులు సరదాగా పేరంటాలకి వెడుతూ వస్తున్నారు. రైతాంగం అంతా పొలంపనుల్లోపడి పోయారు. మున్సబు పెళ్ళానికి కీళ్ళ నొప్పులూ, అవధాని కూతురికి చెవిటీళ్ళూ అయినా గ్రామం వుమ్మడి సౌఖ్యానికి ఆవేమీ ఆటంకంగా లేవు. కరణం విధవ చెల్లెలు కిటికీలోంచి, ఎదురింటికి చుట్టంచూపుగా వచ్చిన బస్తీ అబ్బాయి కేసి అదేపనిగా చూస్తూ చెయ్యి వూపుతున్నా పార్టు సైటూ, మబ్బునీడలూ మూలాన అతనికి ఆ సిగ్నల్సు కనపడడంలేదు. ఎండైనా, వానైనా గ్రామం శివార్లల్లో వున్న కూలీ, నాలీ జనం, మురికిగుంటలూ, పందులూ, జబ్బులూ అన్నీ సక్రమంగానే వున్నాయి. పంచాయితీవాళ్లు కట్టించిన లైబ్రరీ బిల్డింగ్ లో పేకాట నిరంతరం సాగుతోంది.

ఇలాంటి చల్లని సుఖమైన వాతావరణంలో పిడుగువంటి వార్త టుక్కున్న వూరంతటినీ దద్దరిల్లచేసింది. మున్సబూ, ఒకరిద్దరూ పెద్దలూ మున్సబు యింటి అరుగుమీద కూర్చుని శాలువలు కప్పుకుని వెచ్చగా చుట్టలు కాలుస్తూ ఆధ్యాత్మిక గోష్ఠి సలుపుకుంటున్నారు. ఆ సమయంలో పానకాలు అక్కడికి పరుగెత్తుకుని వచ్చాడు. వాడి కళ్ళల్లో విపరీతమైన కంగారు వుంది. వాడి వాలకం చూస్తే వాడి వెనకాలే భూకంపమో, వరదో గ్రామానికి వచ్చినట్టుంది.

"ఏంరా! ఏం జరిగిందిరా?" అన్నాడు మున్సబు.

"అదొచ్చిందండీ. తిరిగొచ్చిందండీ" అన్నాడు పానకాలు.

రెణ్ణెల్లక్రితం మున్సబుగారి గిత్త దూడ కట్టు తప్పించుకుని పారిపోయింది. మున్సబు చిరునవ్వుతో "అయితే యింకేం. నే వచ్చి చూస్తాలే. కొట్టాంలో కట్టేయ్" అన్నాడు.

"గిత్తకాదు బాబూ! గవరయ్య పెళ్ళాం!" అన్నాడు పానకాలు మెల్లగా. అందరూ చటుక్కున నిటారుగా కూర్చుని "ఆఁ ఆఁ ఏమన్నావ్" అన్నారు ఏక కంఠంతో.

పానకాలు చెప్పిన వివరణ యిది. రాత్రి చాలా పొద్దుపోయాక పట్నంలో రెండో ఆట సినిమా చూసివస్తున్న బట్టల కొట్టు నరసింహం వూరు సమీపించే వేళకి రోడ్డుకి పక్కగా చెట్లనీడల్లో ఎవరో కదులుతూండడం చూశాడు. అతనికి దెయ్యమేమో అని అనుమానం భయమూ కలిగి గుండెలు దడదడలాడాయి. అక్కడికి కాస్త దూరంలో పాకలో పడుకున్న పానకాలుని కంగారుగా లేపాడు. ఇద్దరూ వచ్చి చూశారు. రేగినజుట్టూ, నల్లని మాసిన బట్టలూ, నడవలేక నడవలేక ఒక్కొక్క అడుగు వేసే ఆడకూతుర్ని చూశారు. ఆమె చేతిలో చిన్న మూట వుంది. ఎవరో అని దగ్గిర్నుంచి చూశారు. పోల్చలేకపోయారు. పలకరించారు. ఆమె మాట్లాడలేదు. ఆమె నడక వేగం హెచ్చించింది. వీళ్ళిద్దరూ అంత దూరంనుంచే ఆమెను అనుసరించారు. ఆమె పొలాలమ్మట వెళ్ళి గవరయ్య యింటి పెరటి నానుకున్న పాకలోకి వెళ్ళింది. ఆ పాక గవరయ్య యింటి పెరటికీ, పొలాలకీ మధ్యగా వుంది. పాకలో కర్రపేళ్ళూ, పాత సీనారేకు డబ్బాలూ లాంటి చెత్తా చెదారం అంతా వుంది. గవరయ్యను లేపి చెపుదామంటే యింత రాత్రి వేళ లేపితే తంతాడని భయం వేసింది.

మళ్ళీ యిప్పుడా సంగతి జ్ఞాపకం వచ్చి పాకవైపు వెళ్ళి చూశాడు. ఎవరో కాదు ఆ ఆడమనిషి—గవరయ్య పెళ్ళామే! కడుపు చాలా ఎత్తుగా వుంది. నెలలునిండినట్టున్నాయి. గడ్డిమీద పడుకుని మూలుగుతూ వుంది.

"ఈ సంగతి గవరయ్యకు తెలుసునంటావా..." అన్నాడు మున్సబు.

"తెల్దుబాబూ. తెల్లారిగట్లనే లేచి కూపను కెళ్ళిపోతాడుగా గవరయ్య" అన్నాడు పానకాలు.

మున్సబు తొందరగా లేచాడు. చెప్పులు వేసుకుని బయల్దేరాడు.

అవధాని యింటికి. దారి పొ
గునా అందరూ పలకరిస్తున్నా
"ఏం మున్సబూ. గవరయ్య పెళ్లా
తిరిగొచ్చిందటుగా. ఈ వూరూ,
మ డు ను లు, ఏమై పోతన్నా
బాబూ. మంచీ, పె ద్దా, వున్నె
పాపం అన్నీ మట్టి కొట్టుకు పో
న్నయ్యా! లేచిపోయి కడువు
సేసుకొన్నోళ్ళని మళ్ళీ ఏలుకుం
వుంటే ఊళ్లో పిల్లలు రెచ్చిపో
తయ్యా! ఏమొచ్చిందిబాబూ.
ఊరికి, పెద్దలకి!" అంది అరవైఏ
దాటిన ఒకావిడ అరుగుమీాదని
చుని. అవధానియింటికి వెళ్ళేలో
గాన మున్సబుకి తెలిసిపోయి
ఊరంతా గవరయ్య పెళ్ళాం గురిం
మాట్లాడుకుంటున్నారని. అవధా
చాలా చిరాగ్గా, కోపంగావున్నా

"మీాకు తె లు సా, అ న్నా
మున్సబు మెల్లెక్కుతూ.

"ఆనాల గోపాలానికి తెలుసు
మునసబు గిరీ చే స్తు న్న నీకే తె
వదు. ఎంతధైర్యం వుండి ఆపాపిష్టి
యీా వూరొచ్చిందంట! ధర్మభయ
దైవభయం ఎక్కడైనా వున్నాయ
అని!"

కాస్సేపట్లో కరణమూ, వూ
పెద్దలూ అందరూ అక్కడ సమావే
శమయ్యారు. గవరయ్య తక్షణం
చెడిపోయిన దాన్ని తరిమేస్తాడ
లేక తనే వూరినుంచి వెళ్ళిపోతాడ
తేల్చుకోవాలన్నారు. ఆరోజు వు
యమే మాలగూడెంలో ఎవడికి
కలరా తగిలిందనీ దానికి కారణ
యీా పాపిష్టిది వూళ్లో అడుగు పె
డమే అనీ ఒకరన్నారు. అ వ ధా
పెద్దక్కగారు తలుపురెక్క ఓరగ
తీసి యిలా అంది. "మే మంద



సిగ్గుతో చచ్చిపోతున్నాం. ఇలా
బరి తెగించిన వాళ్ళు వూళ్ళోవుంటే
సంసారుల గతి ఏమవుతుంది. ఆలో
చించండి అన్నయ్యా. మ మ్మ ల్ని
వూళ్ళో వుం డమం టా రో లేం దే
గంగలో దూకమంటారో చెప్పండి."

"ఇంతకీ గవరయ్య యిం ట్లో
లేడుగా. రాగానే పెద్దలు మీారు
వెళ్ళి చెప్పండి! మీా మాట విన
కుండా వుంటాడా! ఏమైనా
చెప్పండి అవధానిగారూ! గవరయ్య
యిదివరకటి వాడుకాదు. పాపం
పుణ్యం అంటే ఏమిటో తెలుసు
కున్నాడు. దైవభక్తి, అంతకన్నా
మీారంటే భక్తి కలిగున్నాడిప్పుడు."
అన్నాడు వూళ్ళోకి పెద్దకామందైన
శేషగిరి.

"గవరయ్యమీాద యింకా ఎన్ని
ఆశలు పెట్టుకున్నాం!" అన్నాడు
మున్సబు నిట్టూరుస్తూ గుడి ప్రాకా
రాన్ని, పాతిక వేలనీ తలచుకొని.

"గవరయ్య మేనత్త వుందికదా!
ఆవిడేం చేస్తోంది ఊరుకుందా?"
అన్నాడు కరణం.

"ఏం మేనత్త లే బాబూ.
ఖాయిలాపడి మంచాన్నంటుకు
పోయి వుంది. పాపం. బాగా
ముసిల్దయిపోయి పోయింది" అన్నా
రొకరు.

కనుచీకటి పడేవేళకి గవరయ్య
యింటిముందు సైకిలు దిగాడు.
ఇంట్లోకి అడుగు పెట్టగానే అవ
ధాని, కరణం, మునసబు నీ
చూశాడు. కనుబొమలు పైకెత్తి
ప్రశ్నార్థకంగా తల ఆడించాడు. అవ
ధాని అంతా చెప్పాడు. గవరయ్య
కళ్ళు ఎర్రబడ్డాయి. అతని లావాటి
పెదవులు వణికాయి. గబగబా వెళ్ళి
మూలనున్న గునపం చేత్తో పైకి
ఎత్తాడు. "చంపేస్తాను. తప్పుడు
ముండని." అని అరిచాడు. అవధాని
కంగారుగా "వొద్దు. వొద్దు. అంత
పని అక్కర్లేదు గవరయ్యా బాబూ.
నీ ధర్మ నిష్ఠ నాకు తెలియనిదా!
ఇప్పుడు మళ్ళీ ఖూనీకేసువొక్కటూ!
ఏ పీకేకాక మా పీకలమీాదకి కూడా
వస్తుంది దాన్ని యింట్లోంచి తోలే
సెయ్యి. చాలు." అన్నాడు. గవ


HALDA TYPEWRITERS

FACIT CALCULATORS

FACIT
ADDING & LISTING
MACHINES
కృష్ణా, గుంటూరు జిల్లాలకు
ఏజంట్లు
Rao's Typewriter
Mart
ప్రకాశంరోడ్, గవర్నరుపేట.
విజయవాడ-
Phone : 1065

రయ్యి అతని మాటలు వినిపించుకోలేదు. పెద్దపెద్ద అంగలువేస్తూ లోపలికి వెళ్ళిపోయాడు. ఈ సమయంలో అక్కడ వుండటం తమకే ముప్పని గ్రహించిన ఆ పెద్దలు ముగ్గురూ అక్కడనుంచి జారుకున్నారు. గవరయ్య పాకలోకి వెళ్ళాడు. అక్కడ జీబురుగా, చీకటి చీకటిగా వుంది. పాత సామానుతో దుమ్ముతో నిండివుంది. గవరయ్య పరకాయించి చూశాడు. ఒక పక్కగా నేలమీద వెల్లకిలా పడుకున్న పెళ్ళాన్ని చూశాడు. దగ్గరగా వెళ్ళి గునపం పైకెత్తాడు. ఇంతలో ఏదో సంశయం కలిగింది. "ఇది చచ్చిందా? బతికేవుందా" అనుకున్నాడు. మోకాళ్ళ మీద వంగి మొహంలోకి చూశాడు. పీక్కుపోయి, పాలిపోయి వుంది మొహం. ఎండిఅట్టలు కట్టిన జుట్టు అసహ్యంగా నేలమీద భుజాల చుట్టూ పరచుకొని వుంది. దీనంగా మృత్యు విహ్వలంగా, భయంకరంగా, అసహ్యంగా వుంది ఆమె మొహం. 'చిట్టీ' అని పిలిచాడు గట్టిగా. బుజాలు పట్టుకుని కుదిపాడు. చిట్టి కళ్ళు తెరిచింది. గవరయ్యను ఆనమాలు కట్టింది. ఆమె కన్నులమ్మట నీళ్ళు కారుతున్నాయి. వణుకుతున్న తనరెండు చేతులనీ పైకెత్తి నమస్కరించింది. "నన్నేం చేయకు నేను వెళ్ళిపోతాను" అంది నీరసంగా. తనతల్లి చచ్చిపోయే ముందు ఇలాగే తన తండ్రికి చేతులెత్తి దణ్ణం పెడుతూ దీనంగా చూడటం జ్ఞాపకమొచ్చింది గవరయ్యకు. మళ్ళీ చిట్టి చేతులు రెండూ కిందకు వేలాడి పోయాయి.

కాసేపు అలాగే కూచుని ఏమనుకున్నాడో లేచి లోపలకువెళ్ళి ఒక చెంబుతో నీళ్ళూ, ఒక గిన్నెనిండా అన్నమూ తీసుకు వచ్చాడు. "చిట్టీ" అన్నాడు. చిట్టి కళ్లు తెరిచింది. "లే. ఈ అన్నం తిను. తెల్లారగానే వెళ్ళిపో. నీ మొహం నాకు చూపించకు తెలిసిందా" అన్నాడు. చిట్టి తల వూపింది. గవరయ్య లేచి నుంచుని "తెల్లవారేక యీ పాకలో కనిపించేవా నీకు చావు తప్పదు" అని యింట్లోకి వెళ్ళిపోయాడు. ఆ రాత్రి గవరయ్యకి అన్నం సయించలేదు. అతనికి కాళ్ళ కింద మంటలు పెట్టినట్టుంది. అవతల ఆకాశంమీద మబ్బులు దట్టంగా పట్టాయి. గాలి రివ్వుమని చెట్ల ఆకుల్లోంచి చప్పుడు చేసుకుంటూ ఇంటి చూరుని తాకి వెర్రిగా అరుస్తూ వెనక్కి తిరిగిపోతోంది. పక్కమీద దొర్లుతూన్న గవరయ్యకి కునుకు పట్టింది. గవరయ్యకి భయంకరమైన కలవచ్చింది. తన తండ్రిని తల్లిని ఒక స్తంభానికి కట్టి చుట్టూ మంటలు పెట్టారు. ఆ మంట పెట్టినవాళ్ళు అవధానిలాగ, కరణంలాగ, మునసబులాగ కనిపించారు. తల్లీ తండ్రీ "బాబోయ్. బాబోయ్" అని అరుస్తున్నారు. తల్లీ తండ్రీ ఎఱ్ఱగా నల్లగా బూడిదలా కాలిపోయారు. ఆ బూడిదలోంచి ఒక వ్యక్తి బయటికి వచ్చాడు. ఆ వ్యక్తి గబాగబా అడుగు లేసుకుంటూ తన పెరట్లో పాకవైపు వెళ్ళాడు. ఆ వ్యక్తికి ఒక చేతిలో శంఖం, మరొక చేతిలో చక్రం, నుదుట నామాలూ వున్నాయి. గుళ్ళో తను చూసిన వేణుగోపాలస్వామి విగ్రహంలా

వున్నాడు. వేణుగోపాలస్వామి కళ్ళమ్మట నీళ్ళు కారుతున్నాయి. దేవుడు ఏడుస్తున్నాడు. చిట్టి పక్కలోవున్న పిల్లవాణ్ణి చేతులతో తీసుకొని "నీకేం భయంలేదు. నే నున్నానుగా" అని చిట్టిని ఓదారుస్తున్నాడు. ఇంతలో మండుతున్న కాగడాలు పట్టుకొని వూళ్ళో జనం కేకలు వేసుకుంటూ వచ్చి పాకను అంటించేస్తున్నారు పాక నలువైపులా భగ్గుమని అంటుకుంది. జ్వాలలు మిన్ను ముడుతున్నాయి. దేవుడు మంటల్లో కాలిపోతున్నాడు. చిట్టి కాలిపోతోంది. నోరెరుగని చిట్టిపిల్లాడు కాలిపోతున్నాడు.

ఉలిక్కి పడి లేచాడు గవరయ్య. అతని నుదురంతా చెమటతో తడిసిపోయింది. కిటికీ తలుపులు గాలికి కొట్టుకుంటున్నాయి. హెూరుమని గాలివాన, ఉరుములూ, మెరుపులూ అంతా భయంకరంగా వుంది. గవరయ్య మొహం తుడుచుకున్నాడు. పక్కనున్న కూజాలోంచి ఒకగ్లాసుడు మంచినీళ్ళు గడగడా తాగాడు, చీకటిలోంచి బయటకు చూశాడు. వానతో కలిసినచీకటీ, నల్లని విషం లాగ ఆకాశంమీంచి కారుతోన్నట్టు నల్లని పాపం సముద్రంలా పొంగుతోన్నట్టు వుంది. ఆ భయంకరమైన చీకటిలో యీ మనుషులూ, యిళ్లూ వాకిళ్లూ, భయాలూ, కోర్కెలూ అన్నీ అబద్ధంలా కనిపించాయి ప్రకృతి యొక్క ప్రచండ తాండవంలో ఏదో సత్యం కొరడాతో ఛెళ్లున కొట్టినట్లు, అర్థమయినట్టు అనిపించింది. ఒక పెద్ద మెరుపు మెరిసింది. ఆ మెరుపులో వేణుగోపాలస్వామి గోపురాగ్రం మెరిసింది. గవరయ్య మనస్సు లోతులలో ఏదో మెరిసింది. గవరయ్య దగ్గాడు. లాంతరు పట్టుకుని పెరట్లో కెళ్ళాడు. పెరడు చాలా పెద్దని. వర్షంలో తడుస్తూ, గాలి వూపుకి తట్టుకుంటూ పాక దగ్గరకి వెళ్ళాడు. పాకలోంచి కీచుగా, గట్టిగా మూలుగులు వినబడు తున్నాయి. లోపలకు వెళ్ళాడు. బాధతో వలయం తిరిగి పోతోంది చిట్టి. చూడలేక దీపం అక్కడపెట్టి బయటకువచ్చి నిలుచున్నాడు. అలా వర్షంలో చలిగాలిలో ఎంత సేపు నుంచున్నాడో తెలీనే తెలీదు. ఇంతలో ఒక మెరుపు మెరిసింది. దగ్గర్లోనే ఎక్కడో పిడుగు పడిన భయంకరమైనచప్పుడు. "బాబోయ్" అని అరిచింది చిట్టి. గవరయ్య ఒక్క నిముషం సేపు నిశ్చేష్టుడయాడు. ఇంతలో "కేర్ కేర్" మని ఏడుపు వినిపించింది. కఠినమైన అసహ్యమైన గవరయ్య మొహంమీద లావాటి పెదవుల సందులనుంచి వచ్చిన చిరునవ్వు తాలూకు వెలుగు అలుముకొంది. గవరయ్య అంత వర్షంలోనూ అంత చీకటిలోనూ మెరుపుల సహాయంతో వూళ్ళో మంత్రసాని కోసం పరుగెత్తు కెళ్ళాడు.

ఉదయం ఎనిమిది గంటలయింది. గవరయ్య యింటి వరండాలో అవధాని, కరణం, శేషగిరి, మున్సబూ అందరూ కూర్చుని వున్నారు. వర్షం తగ్గి లేత ఎండ కాస్తోంది. ఆ ఎండలో రాత్రంతా తడిసిన చెట్లు ఆకులూ, పచ్చికా, గవరయ్య యింటిమీద వాలిన కాకి నల్లని రెక్కలూ మెరుస్తున్నాయి. అవధానీ, మున్సబూ వాళ్ళ మొహాలు మాత్రం మెరవటంలేదు. నిరాశాహతమైన వారి కళ్ళలో కోపం సుళ్ళు తిరుగుతోంది. గుమ్మం అవతల వాళ్ళ వెనకాలే వచ్చిన వెట్టివాడూ, ఒక రిద్దరు నౌకర్లూ తము రేం చెప్పినా చేసేస్తా మన్నట్టుగా విధేయతా, పట్టుదలమూర్తీభవించినట్లు చేతులు కట్టుకు నుంచున్నారు.

కాసేపటికి యింట్లోంచి గవరయ్య వచ్చాడు. నడుస్తున్న ఇనుప గడ్డరులా వున్నాడు. చిన్న కళ్లు కుంచించి సూటిగా, నిర్లక్ష్యంగా వాళ్ళకేసి చూశాడు. అవధాని భీకరంగా కంఠంమార్చి "ఇలా చేస్తా వనుకోలేదు గవరయ్యా! ఇంకా పెద్ద మనిషివి అనుకున్నాను. చెడిపోయిన దాన్ని యింట్లోకి తీసుకువచ్చి పెట్టుకుంటావా? ఎవడివల్లో పుట్టిన కొడుకుని యింట్లో తెచ్చి పెట్టుకుంటావా? నీకు సిగ్గూ, అభిమానమూ రెండు లేకపోవడమే కాదు. పాపం, మహాపాపం, ఘోరపాపం చేశావు. దేముడింక నిన్ను క్షమించి సహించి ఊరుకుంటాడా?" అన్నాడు గుక్క తిప్పుకోకుండా. గవరయ్య తాపీగా గోడ కానుకుని కూర్చున్నాడు. బొడ్లోంచి పొగాకు కాడ తీసి చుట్ట చుడుతూ "నాకు దేవుడే చెప్పాడు" అన్నాడు. "ఏం చెప్పాడు" అన్నాడు అవధాని.

"ఆ పిల్లాణ్ణి నేను పెంచుకుంటాను. ఆ పిల్ల యింట్లో పడివుంటుంది" అన్నాడు గవరయ్య.

"లేచి పోయిందాన్ని ఏలుకుంటావా" అన్నాడు శేషగిరి తన చెవుల్ని తాను నమ్మలేక!

'ఏలుకోడం సిగతరగ – నాకంటె సగం చిన్నదాన్ని పెళ్ళిచేసికుంటే లేచిపోక ఏం చేస్తదీ. ఇపుడు పొమ్మంటే ఎక్కడికి పోతదీ. తిండీ బట్టా యిస్తే కుర్రాణ్ని సాకుతూ యిక్కడే పడివుంటుంది' అన్నాడు గవరయ్య. అవధాని వికటాట్టహాసం చేశాడు. 'దేవుడు చెప్పాడా నీకు? ఏ దేవుడయ్యా? రంకు దేవుడా? మహా తపస్సుచేసినవాళ్ళని దిక్కు లేదుకాని...'

'నాకు దేవుడు కనిపించాడు. నేను దేవుణ్ణి చూశాను!' అన్నాడు మొండిగా గవరయ్య. అపుడతని కళ్ళు మెరిశాయి.

'ఇప్పుడైనా దాన్నీ, ఆ పిల్లాణ్నీ ఎక్కడికేనా పంపించేసెయ్. ఇంతటి అన్యాయాన్ని మేము ఒప్పుకోం' అన్నాడు కరణం. 'నిన్ను గుడిచాయలకి కూడా రానివ్వం' అన్నాడు అవధాని. 'ఊరు వూరంతా ఏకమవుతుంది గవరయ్యా! మంచిగా చెబితే వినడం లేదు నువ్వు మేమంతా చేతులు కట్టుక్కూర్చోం లేదు జాగ్రత్త' అన్నాడు మున్సబు.

ఒక్కసారి గవరయ్య లేచాడు గోడ వారనే వున్న గునపం తీశాడు. 'ఎవఁడ్రా! నా యాలనా మీద కొచ్చే వాడెవఁడ్రా! నే నొకరి సొమ్ముతిన్నానా? అసలు మిమ్మల్నిక్కడకు రమ్మన్నానా? నువ్వెవడివయ్యా నాకు నీతులు చెప్పడానికి? నా యవ్వారంలో జోక్యం చేసుకుంటే ఒక్క ఏటుకి తెగేస్తాను. రమ్మను ఎవడొస్తాడో' అని అరిచాడు గవరయ్య. అతని వొళ్ళు ఆవేశంతో వూగి పోయింది.



అతను పేలుతున్న అగ్ని పర్వతంలా వున్నాడు. అతని ఆకారం అతని రౌద్రం చూసేసరికి వెట్టివాడు భయపడిపోయి నోరావలించాడు. అవధాని లేచాడు. తక్కిన వాళ్ళందరూ కూడా లేచారు. 'అయితే దాన్ని వదలవన్నమాట' అన్నాడు అవధాని.

'వదల్ను' అన్నాడు గవరయ్య.

'అయితే నిన్ను వెలేస్తున్నాం. చాకలి, మంగలి రానేరారు సరికదా నీ పొలం పనులకి, పాలేరు తనానికీ ఎవరొస్తారో చూస్తాను' అన్నాడు అవధాని.

మున్సబు వెట్టిగాడి కేసి చూసి 'యీ వేళ వూళ్ళో టముకు వెయ్యరా' అన్నాడు.

గవరయ్య ఉగ్రంగా వుమిచూసి 'పోండయ్యా పెద్ద మనుషులూ. ఇలాంటి యెదవ్వాళ్ళో వుండమన్నా వుండను. నా పిల్లాణ్ణి యీ యెదవల మధ్య తిరగనివ్వను. థూ!' అని కాండ్రించివుమ్మేశాడు వెళ్ళిపోయే అవధాన్నీ బృందాన్నీ చూస్తూ.

వారం రోజులు తిరిగేసరికి గవరయ్య యిల్లు తాళం వేసి వుంది. గవరయ్య టౌనులో యిల్లు కొన్నాడనీ, ఇక్కడ వూళ్ళో యిల్లూ, పొలమూ అమ్మకం పెట్టేడనీ తెలిసింది.

(సమాప్తం)

చందాదారులకు మనవి

పాత చందాదారులు తిరిగి చందా పైకం పంపేటప్పుడు మీ చందా నెంబరు, అడ్రసు వివరంగా వ్రాసి మాతో సహకరించ ప్రార్థన.